

**అత్యాచార నిందితుడి అరెస్టు**
**రిమాండ్‌కు తరలింపు**


# ప్రజాజ్యోతి
## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 1 । నవంబరు । 2025 । పేజీలు 5





# దేశ ఐక్యతకు పటేల్ కృషి అనిర్వచనీయం

## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

## ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ



# దేశ ఐక్యతకు పటేల్ కృషి అనిర్వచనీయం



## పౌర హక్కుల దినోత్సవం

రామారెడ్డి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
పౌరుల హక్కుల దినోత్సవం ప్రధానంగా పౌరులందరికీ వారి ప్రాథమిక హక్కులు, సమానత్వం గురించి అవగాహన కల్పించడం, ఆ హక్కులను రక్షించడం లక్ష్యంగా చేసుకున్న రోజు ను ' సివిల్ రైట్స్ డే గా మండల కేంద్రంలోని గిద్ద గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వంటి రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రతి నెలా 'సివిల్ రైట్స్ డే' నిర్వహిస్తారు. ఈ దినోత్సవం న గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి, వారి హక్కులు, చట్టాల గురించి వివరిస్తారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్ఐ రవికాంత్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి ఎం. నాగరాజు, పి.అనిల్ జిపిఓ, శ్రీకాంత్ పంచాయతీ సెక్రెటరీ, పోలీస్ సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలు, ఎరువుల దుకాణాలపై తనిఖీలు

గాంధారి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు మార్కెట్ కమిటీని వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. ఏఈఓలతో కలిసి ఎఫ్ఏక్యూ ప్రమాణాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. రైతులకు సరైన ధరకే ధాన్యం కొనుగోలు జరుగుతున్నదీ, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగానే ఉందో లేదో తనిఖీ చేసినట్లు వివరించారు. తరువాత ఆయన పోతంగల్ కలాన్, చేద్మల్, గాంధారి గ్రామాలలోని ఎరువుల దుకాణాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, ధరలు, అమ్మకాల పద్ధతులను సమీక్షించారు. విత్తనాల నిల్వలను కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డీలర్లకు సూచించారు. నకిలీ ఎరువులు లేదా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

గాంధారి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గుడిమేట్ గ్రామ సమీపంలో శుక్రవారం రెండు బైకులు ఢీకొని జరిగిన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది గాయపడిన వారిని తక్షణం ఆసుపత్రికి తరలించారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ు తూక తిరుమలేష్ (పెద్ద ఎదిగి గ్రామం, బిచ్కుంద మండలం) మరియు సంజన (బీర్కూర్ గ్రామం) కామారెడ్డి నుండి బిచ్కుంద వైపు బైక్‌పై ప్రయాణిస్తుండగా, గుడిమేట్ గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంజనకు తలకు తీవ్ర గాయాలు కాగా, తిరుమలేష్‌తో పాటు మరో వ్యక్తికి కూడా గాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన వారిని 108 అంబులెన్స్ సిబ్బంది గాంధారి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.





## "రన్ ఫర్ యూనిటీ " – పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31. (ప్రజాజ్యోతి) భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం"ను పురస్కరించుకొని "రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కామారెడ్డి డీఎస్పీ కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు యువత చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కామారెడ్డి డీఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు జీవధాన్ స్కూల్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పటేల్ విగ్రహానికి పుష్పమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా ఐక్యత పరుగు కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడు. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలి. 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయతా భావం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అంతేకాక, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపుఎస్పీ కే నరసింహ రెడ్డి, , ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది మరియు వివిధ కాలేజీల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

సదాశివనగర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీడబ్ల్యు మహిళా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వదేశీ సంస్థానాల విలీనానికి కృషి చేసి దేశ ఐక్యతకు బాటలు వేసిన ఉక్కుమనిషి అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిసి "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ స్వయంగా అంకితం కావాలి" అనే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల నుండి జాతీయ రహదారి వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో జాతీయ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సభ్యులు ఎం. నవనీత, ఎం. కృష్ణవేణి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## 2కే రన్

రామారెడ్డి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో అన్ని రంగాలలో ఆదర్శంగా నిలుస్తున్న 5:30 బ్యాచ్ ప్రతినిధులు ఉదయం ఐదు గంటల సమయంలో గ్రామంలో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 5:30 బ్యాచ్ పిలుపుమేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అనేక సంస్థానాలు భారతదేశంలో కలవకుండా ఉన్న సమయంలో నాటి హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశాడని, తెలంగాణ రాష్ట్రం కూడా నిజాం కబంద హస్తాల్లో ఉంటే, నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని , ఆ మహనీయుని 150 వ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా యాత్ర నిర్వహించడం ఆనందదాయం అని అన్నారు. నేటి పౌరులకు ప్రతి ఒక్కరికి ఆ మహనీయుని గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.



# అత్యాచార నిందితుడు అరెస్టు రిమాండ్ కు తరలింపు

## జిల్లా యస్పి యం. రాజేష్ చంద్ర,




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31. (ప్రజాజ్యోతి)
పాల్వంచ మండలము లోని ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన ఒక మహిళ వ్యవసాయ పొలాల పనుల కొరకు వెళ్ళు సమయములో కొచ్చేరువు ప్రాంతానికి చేరుకోగానే నిర్మానుష ప్రాంతం వెనక నుండి ఒక వ్యక్తి కనబడకుండా వచ్చి బలంగా కొట్టి గాయపరిచి, భయపెట్టి పొదలలోకి లాక్కెళ్లి అరుపులు కేకలు వేయకుండా నోరు మూసి బలవంతముగా ఆమెపై అత్యాచారం చేసి పారపోయాడని అతనిని గుర్తుపట్టగలను అని మాచారెడ్డి పిఎస్ లో శుక్రవారం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
ఇట్టి కేసు విచారణలో బాగముగా కొంత సమాచారం మేరకు మణికంఠ రైస్ మిల్ నందు పనిచేయు బీహార్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కుమార్ గా గుర్తించగ అతను పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలపగా వెంటనే కామారెడ్డి జిల్లా ఎస్.పి యం. రాజేశ్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడానికి కామారెడ్డి రూరల్ సిఐ,ఎల్లారెడ్డి సిఐ, సిసిఎస్ సిఐ,మాచారెడ్డి ఎస్ఐ,దేవునిపల్లి ఎస్ఐ, గాంధారి ఎస్సై,బీబీపేట్ ఎస్సై లను మొత్తం 7 ప్రత్యేక బృందాలను నియమించి నియమించారు. నిందితుడు బీహార్ వెళ్లిపోవచ్చు అని భావిస్తూ ముందస్తుగా బీహార్, పంజాబ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు ముందుగా సమాచారం పంపి,సాంకేతిక పరిజ్ఞానంతో ముందస్తు సమాచార సేకరణ ఆధారముగా ఈనెల 30 న మహారాష్ట్ర లోని గోండియా జిల్లా నందు పరారీలో ఉన్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. చట్టప్రకారం అన్ని చర్యలు తీసుకొని అరెస్ట్ చేసి శుక్రవారం కోర్ట్ ముందు హాజరు పరచడం జరిగిందని తెలిపారు. నిందితుడి పేరు రాహుల్ కుమార్ (26 ) కులం చమల్ , వృత్తి రైస్ మిల్ కూలీ,నివాసం రత్నహ,బిష్ణుపూర్,ధూస్మరి,ఖగరియ,బిహార్ రాష్ట్రం,కాగా ప్రస్తుత నివాసం పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామం గా గుర్తించారు. ఈ యొక్క కేసులో చాలా చక్కగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన్ డే

ఎల్లారెడ్డి, అక్టోబర్-31(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డి లో ఫైనాన్సియల్ లీటరసీ పై వర్కుషాప్ ను డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్,ఐక్యూఏసీ, అర్థశాస్త్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమం శిక్షణ పాటించాలని, చిన్న పొదుపు భవిష్యత్ లో ఒక మంచి ఆర్థిక భరోసాను కల్పిస్తాయని సూచించారు. కార్యక్రమం రిసోర్స్ పర్సన్ డి. అవినీష్ జియో జిట్ ఫైనాన్స్ సర్వీసెస్ బ్రాంచ్ హెడ్ మాట్లాడుతూ అధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా ఆర్థిక విషయాలపై అవగాహనా కలిగి ఉండాలని ప్రస్తుత పరిస్థితులలో మ్యూచువల్ ఫండ్స్ మంచి పెట్టుబడి మార్గమని దీనిని కేంద్ర ప్రభుత్వం కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుందని భవిష్యత్ అవసరాల కోసం మంచి ఎస్ఐపీ మార్గాలను ఎన్నుకోవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో సుమారు 12శాతం కంటే ఎక్కువ లాభాలను ఆర్థిస్తాయని సూచించారు. ఈ వర్కుషాప్ లో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర కాంత్, ఐక్యూఏఐ కన్వీనర్ డాక్టర్ శంకరయ్య, కామర్స్ విభాగం వర్కుషాప్ కన్వీనర్ శివ కుమార్, నాగనీక, గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, ప్రభాకర్ రావు, అసోసియేట్ ప్రొఫెసర్ అఫ్ తెలుగు,డాక్టర్ అరుణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ కెమిస్ట్రీ,డాక్టర్ గోదావరి,శశిధర్, చంద్ర కాంత్,సంతోష్,రాణి, సంగీత, కీర్తి స్వప్న, మైమూడ్,దశరథ్, కిరణ్ కుమార్ విద్యార్థిని, పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం

### .రాజంపేట రైతుల పంటలు వర్షాల బారిన వరి కోత దశలోనే నష్టం

రాజంపేట అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
మొంథా తుఫాన్ ప్రభావంతో రాజంపేట మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వరదలతో నష్టపోయిన రైతులు మరోసారి వర్షాల వల్ల నిద్రపట్టని రాత్రులు గడుపుతున్నారు. గత నెల చివర్లో కురిసిన భారీ వర్షాలు వేల ఎకరాల్లో పంటలను ముంచెత్తగా, ఇంకా ఆ నష్టం నుంచి కోలుకోక ముందే మళ్లీ వర్షాలు ప్రారంభమవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. వర్షాల వల్ల వరి పంటలకు తీవ్ర నష్టం రాజంపేట మండలంలోని అనేక గ్రామాల్లో వరి పంటలు కొట్టుకుపోయి, కొన్ని చోట్ల ఇసుక పొరలు ఏర్పడ్డాయి. ఇప్పటికే కోతకు సిద్ధమైన పంటలు వానలో తడిసి, నేలకూలిపోయే పరిస్థితి నెలకొంది. రైతులు పంటను ఆరబెట్టే ప్రయత్నాలు చేస్తూనే వర్షం కురుస్తుండటంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వడ్లకు రంగు మారే ప్రమాదం చాలా మంది రైతులు కోసిన వడ్లను ఆరబెట్టలేక కుప్పలుగా వేసి ఉంచారు. నిరంతర వర్షాలతో వడ్లు రంగు మారే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా పంట కోయని రైతులు మరింత ఇబ్బందుల్లో ఉన్నారు. నేల తడిగా ఉండడంతో పంటలు మొలకలు వేయే పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. రైతుల ఆవేదన “గత వర్షాల్లో పంట నష్టం నుంచి కోలుకోక ముందే మళ్లీ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఇలా కొనసాగితే ఎలా బ్రతుకుతాం?” అంటూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వాన విరమించకపోతే ఈ సీజన్‌లో పెద్ద ఎత్తున పంట నష్టం తప్పదని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. రాజంపేట మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వరి పంటలు నీటమునిగి రైతులు ఆందోళనలో మునిగిపోయారు. వడ్లు రంగు మారే ప్రమాదంతో రైతులు వాన ఆగాలని ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.
మొలకలు వచ్చే ప్రమాదంతో రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోయే పరిస్థితి.





## క్యాండిల్ ర్యాలీ

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31. (ప్రజాజ్యోతి)
పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం న్యూ బస్టాండ్ నుండి డి.ఎస్.పి ఆఫీస్ వరకు క్యాండిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది.
రాత్రి వెలుగుల మధ్య సాగిన ఈ క్యాండిల్ ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి అర్పించారు. దేశ ప్రజల రక్షణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పాల్గొన్నవారు భావోద్వేగంగా తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) మాట్లాడుతూ ,
దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులు మనకు ఎల్లప్పుడూ ప్రేరణ. వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని తెలిపారు.కార్యక్రమంలో టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, నవీన్ కుమార్, కృష్ణ, ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది, యువకులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని అమరవీరుల త్యాగాలకు నివాళులు అర్పించారు.

## పోలీస్ అమరుల త్యాగాలకు నివాళి

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 31
బిబిపేట మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బిబిపేట ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 7.00 గంటలకు బస్టాండ్ నుండి ప్రధాన వీధుల గుండా ఘనంగా ర్యాలీ నిర్వహించారు.





## మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణ

రాజంపేట అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం ప్రత్యేకంగా రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమం శుక్రవారం మండల సమైక్య కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ప్రాజెక్టు మేనేజర్ భారతి ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సంఘాల బలోపేతంపై విలువైన సూచనలు అందించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలు బలపడితే గ్రామాభివృద్ధి స్వయంగా జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబనతో పాటు విద్య, ఆరోగ్యం, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో కూడా ముందుండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయికి చేర్చడంలో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కమ్యూనిటీ ట్రైనర్లు బి.జ్యోతి, ఎస్. సరళ, రాజంపేట మండల ఏపిఎం రాజారెడ్డి, సీసీలు సాయిలు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల కార్యకలాపాలపై చర్చలు జరిపి, అనేక విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు.

## గ్రౌండింగ్ కార్యక్రమం

రాజంపేట అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
రాజంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు శుక్రవారం గ్రౌండింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వేగంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం ద్వారా గ్రామంలో పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల సాకారం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి.**

నాగిరెడ్డిపేట్,అక్టోబర్31(ప్రజాజ్యోతి)బీ నాగిరెడ్డి పేట మండలంలోని వివిధ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సొసైటీల సీఈవోలను,ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు.ఆయన శుక్రవారం మండలంలోని గోపాల్ పేట్ , తాండూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 17 శాతం కంటే తక్కువ తేమ శాతం ఉన్న రైతుల ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల్లో లోడింగ్ చేసి రైస్ మిల్లర్లకు తరలించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తేవాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.తాండూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు.తాండూర్ గ్రామంలోని సబ్ సెంటర్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.అక్కంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీవో ప్రభాకర్ చారి, ఆర్ఐ మహమ్మద్, రైతులు తదితరులు ఉన్నారు.





## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె

ఎల్లారెడ్డి, అక్టోబర్ -31 (ప్రజా జ్యోతి )దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఏకతా దివస్ నీ పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా శివాజీ చౌరస్తా వరకు ఈ 2కే రన్ నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ..భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య అనంతరం బ్రిటీషు రాజ్యంలో స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న వివిధ ప్రాంతాలను సమైక్యతా స్ఫూర్తితో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేశారని గుర్తు చేసుకున్నారు. 'ఉక్కు మనిషి'గా పేరొందిన ఆయన స్ఫూర్తిని ప్రతిఒక్క పౌరుడు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడాటానికి తమను తాము అంకితం చేసుకుంటామని, తోటి వారితో సమైకత్య స్ఫూర్తి సందేశాన్ని పంచుకుంటామని 2కే రన్ లో పాల్గొన్న యువత, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై 2 సుబ్రహ్మణ్య చారి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఎల్లారెడ్డి, అక్టోబర్-31(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ శాఖ ఆధ్వరంలో స్నేహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణం కోసం ప్రాణాలు అర్పించిన కోఠారి బ్రదర్స్ ఎందరో ప్రాణాలను బలిదానం ఇచ్చినటువంటి హైందవ సోదరుల జ్ఞాపకార్థంగా విశ్వహిందూ పరిషత్ %-% భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ ని పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించిందని 52 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందని నిర్వహకులు తెలిపారు. రక్తదానం కోసం యువత ముందుకు రావడం అభినందనీయమని, రక్తదానం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడినవారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా త్రి కండ సంఘటన మంత్రి వినోద్ కుమార్, జిల్లా గోరక్ష తులసి దాస్, హరిబాబు, ఎల్లారెడ్డి బజరంగ్ దళ్ సంయోజక్ భరత్, పట్టెం కిషన్, రాహుల్, గాండ్ల రాజు, క్రాంతి కుమార్, ప్రకాష్, అఖిల్, యాదగిరి, భజరంగ్దళ్ కార్యకర్తలు హిందూ బంధువులు, యువకులు పాల్గొన్నారు.



## బిక్కనూర్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ నియామకం

**- అధ్యక్షుడిగా బోడపుంటి శ్రీధర్ ఏకగ్రీవం**

భిక్కనూరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)
మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.మండల ప్రెస్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బోడపుంటి శ్రీధర్, ఉపాధ్యక్షుడుగా లింగాల నవీన్ గౌడ్, కార్యదర్శిగా బత్తులబిక్షపతి, సలహాదారుడుగా నాగన్న గారి కళ్యాణ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ... ఎటువంటి అవినీతికి తావీయకుండా, అధికారుల ప్రలోభాలకు లొంగకుండా నిజాన్ని నిక్కచ్చిగా రాసే అవకాశం కేవలం పత్రిక సోదరులకు మాత్రమే ఉందని, ఈ అవకాశాన్ని అందరం సద్వినియోగం చేసుకొని పత్రిక విలువల్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, నరసింహారావు, వంగూరు వెంకటేష్,కుమార్,సుతారి సిద్ధగిరి తదితరులు పాల్గొన్నారు.



## పటేల్ ఆశయాలను కొనసాగించాలి

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి
దేశాన్ని ఏకం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని నిట్టు శంకర్రావు, బీజేపీ పట్టణ సెక్రటరీ కానకుంట గోవర్ధన్ సూచించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి 10వ వార్డు లో గల ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ సిండికేట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పటేల్ తెలంగాణ రజాకార్ల పాలన సమయంలో కేంద్ర హెూం మంత్రిగా కీలకంగా వ్యవహరించారని అలాంటి వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పటేల్ దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చారని ఆయన స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడాలనే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిట్టు రాజు, నిట్టు మురళీ, గుడెల్లి రాజశేఖర్, కోల భరత్,ఇస్రోజీవాడి భాస్కర్ రావు, నిట్టు రాజశేఖర్, చిన్నోళ్ల రణిల్కుమార్, బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కంటలే రజినీకాంత్, వడ్ల రాజేష్, నిట్టు కిశోర్, కుసుమ సిద్దిరాములు, మర్కంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాలు వెలకట్టలేనివి

ఎల్లారెడ్డి, అక్టోబర్-31(ప్రజా జ్యోతి)
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీస్ త్యాగాలు వెలకట్టలేనివి ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మానం పాటించి అమరుల త్యాగానికి గౌరవప్రదంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు మరువలేని అని కొనియాడారు. పోలీసులు.. దేశ ఏకతా, సమగ్రత మరియు ప్రజా భద్రత కోసం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 సుబ్రహ్మణ్య చారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి 50 వేలు ..

మాచారెడ్డి అక్టోబర్ 31.(ప్రజా జ్యోతి)
మండల కేంద్రం చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి అభివృద్ధికై కొండయ్య గారి లక్ష్మణ్ దంపతులు అరుణ కామారెడ్డి దేవునిపల్లి వాస్తవ్యులు దేవాలయము వద్ద జరుగుచున్న అభివృద్ధి పనులను చూసి గతంలో తాను అనుకున్న పని జరిగినట్లయితే అభివృద్ధి కార్యక్రమాలకు 50వేల రూపాయలు విరాళంగా ఇస్తానని మొక్కుకున్నాడు తాను మొక్కిన మొక్కు తీర్చడం వలన స్వామివారిని శుక్రవారం దర్శించుకుని 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రాంచంద్రం జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. విరాళం ఇచ్చిన దాతను ఘనంగా సన్మానించారు.



## బోరు బావిలో పడి మహిళ ఆత్మహత్య

నాగిరెడ్డిపేట్,అక్టోబర్31(ప్రజాజ్యోతి)బీ
జీవితంపై విరక్తి చెంది బోరు బావిలో పడి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ ఎచ్ వో మనోహర్ రావు తెలిపిన వివరాల ప్రకారం చీనూర్ గ్రామానికి చెందిన మేకల అంజవ్వ( 52 ) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేదని జీవితంపై విరక్తి చెంది గురువారం గ్రామ శివారులో వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుందని,మృతురాలు గర్భాశయ క్యాన్సర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతు జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని మృతురాలి కుమారుడు మేకల కుమార్ పిర్యాదులో పేర్కొన్నారు. కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## దేశ ఐక్యతకు ప్రతీక ఉక్కు మనిషి సర్దార్ పటేల్.

నాగిరెడ్డిపేట్,అక్టోబర్31(ప్రజాజ్యోతి)
దేశ ఐక్యతను చాటి చెప్పిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ జయంతి సందర్భంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ఏకతా దివస్ ఐక్యత రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ రన్ ను మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి మాల్తుమ్మెద ఎక్స్ రోడ్డు వరకు ఈ ఏకతా రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎచ్ వో మనోహర్ రావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

నిజామాబాదు రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాం. అందులో భాగంగా ఆఖరి రోజు కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించి, పోలీస్ అమరవీరులకు నివాళులర్పించామని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వివోఏలకు శిక్షణ

ఇందల్వాయి, అక్టోబర్ 31,( ప్రజా జ్యోతి న్యూస్):
ఇందల్వాయిమండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే దీని ఉద్దేశమని సి. అర్. పి మాధవి లత శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు లేని వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస యొక్క ప్రాముఖ్యతని వారు అన్నారు. ఉల్లాస్ యొక్క ప్రాముఖ్యత గురించి వివో లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నిరాక్షరాస్యులను గుర్తించాలన్నారు. వారికి చదువు నేర్పడానికి వాలంటీర్లను నియమించి నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ సంఘం నుంచి ఇద్దరు వాలంటీర్స్ లను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. ఆర్.పి ప్రవంతి, ఏటీఎంలు సునీత, సీ సీ లు ఉదయ్, ఉనేంద్ర, పందరి, స్వప్న, ఏం.ఎస్ అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి గౌతమి, గ్రామ సంఘం ఓబీలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కోసం స్థల పరిశీలన

ఇందల్వాయి, అక్టోబర్ 31
ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామ శివారులో హైవే పక్కన ఉన్న రెవెన్యూ భూమిని, జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.భూపతిరెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం రెండవ విడతలో భాగంగా 75 గజాల స్థలాన్ని ఇచ్చి పేదలకు ఇళ్లు కట్టే ప్రణాళిక చేపట్టింది. ఇందిరమ్మ ఇండ్లు పథకం పేదవాడి కలను సాకారం చేయనున్న సంక్షేమ యజ్ఞం" అని అన్నారు.రెవెన్యూ అధికారులు తక్షణమే భూమి సర్వే పూర్తి చేసి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే భూమి సేకరణ పనులు వేగవంతం చేసి పేద కుటుంబాలకు పట్టాలు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వినయ్ కృష్ణ రెడ్డి, మండల తహసిల్దార్ వెంకట్రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీఇమ్మడి గోపి, సంతోష్ రెడ్డి సొసైటీ చైర్మన్ గోపి, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వి వో ఏపై విచారణ

కమ్మర్ పల్లి,అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి)
కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామంలో భువనేశ్వరి మహిళ గ్రూప్ సభ్యులు వి వో ఏ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సమాఖ్య భవనంలో డిపిఎం సంధ్య రాణి, ఐకెపి ఎపిఎం కిరణ్ కుమార్ లు విచారణ ను చేపట్టారు. 2018 నుంచి నిర్లక్ష్యం చేస్తున్న వివోఏ తమకు ఇబ్బందులు కలిగించారని,భువనేశ్వరి గ్రూప్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు కు తాను విచారణ కు వచ్చానని వెల్లడించారు.సభ్యులను సమాఖ్య భవనానికి పిలిచి విచారణ మొదలు పెట్టారు.సభ్యురాలు వందన తాను 2018 కి ముందు అన్ని రుణాలు సక్రమంగా చెల్లించానని,2018 లో తనకు,తన భర్తకు ఆక్సిడెంట్ కావడంతో రుణం ఇప్పించాలని కోరగ వివోఏ ఉద్దేశ్యపూర్వకంగా రుణం ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేసిందని సభ్యురాలు వందన ఆరోపించారు.సుమారు 5 సంవత్సరాల నుంచి భువనేశ్వరి గ్రూప్ 10 మంది సభ్యులకు ఎలాంటి రుణాలు ఇప్పించలేదని గ్రూప్ సభ్యులు ఆరోపించారు. విచారణలో వివోఏ గతంలో మేము రుణాలు ఇప్పించలేదనీ సువర్ణ అధికారులకు తెలిపారు.గ్రూప్ సభ్యులు కూడా రుణాలు ఇప్పించడానికి తనకు సహకరించలేదని అధికారులకు తెలిపారు.

### డిపిఎం మాటను పట్టించుకోని వివోఏలు

విచారణకు వచ్చిన డిపిఎం సంధ్యారాణి వివోఏ లను మినిట్స్ బుక్ లో చేపట్టిన విచారణ అంశాలను రాయమని వివోఏలకు చెప్పడంతో.. వారు తమకు ఆరోగ్యం బాగాలేదని, మహిళ సమాఖ్య కోశాధికారితో మినిట్స్ బుక్ ని రాయించారు. అందులో భువనేశ్వరి గ్రూప్ సభ్యులు చెప్పిన అంశాలను రాయలేదని గ్రూప్ సభ్యులు నిరాకరించారు. రుణాలు సక్రమంగా ఇప్పించకుండా,పిడి ఆదేశాలను బేఖాతర్ చేసిన వివోఏ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రూప్ సభ్యులు కోరారు.



# ఐకెపి కొనుగోలు సెంటర్లను పరిశీలించిన తహసిల్దార్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 31 (ప్రజా జ్యోతి)
సొసైటీ ఐకెపి కొనుగోలు సెంటర్లను పరిశీలించిన తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు. నిజాంబాద్ రూరల్ సిరికొండ మండలంలోని గడ్కోల్, తాళ్ల రామడ్గు, హుస్సేన్ నగర్ గ్రామాలలో శుక్రవారం తాసిల్దార్ రవీందర్ రావు పరిశీలించారు. ఆయన కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలతో మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరగకుండా సక్రమంగా కొనుగోలు సెంటర్లో నిర్వహించాలని వారికి సూచించారు. కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి. ప్రతి ఒక్కరూ సక్రమంగా పనిచేయాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి, సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

